ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 30-03- 2026 | సంపుటి: 16, | సంచిక: 355 | పేజీలు: 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

# క్షమించండి

**- బీఆర్ఎస్ హయాంలో న్యాయం చేయలేకపోయాను - ఇందిరా పార్క్ ధర్నాలో కల్వకుంట్ల కవిత ఆవేదన**



హైదరాబాద్, మార్చి 29: ప్రజా కలం ప్రతినిధి

రాష్ట్రంలోని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరా పార్క్ వద్ద ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చేపట్టిన ధర్నాకు ఆమె మద్దతు తెలిపి ప్రసంగించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయానని, ఆనాటి ప్రభుత్వ పాపంలో తనకు భాగం ఉన్నందుకు ఒక సోదరిగా క్షమాపణ కోరుతున్నానని ఆమె భావోద్వేగంతో వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వానికి రెండు రోజుల గడువు**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై స్పందించేందుకు ప్రభుత్వానికి రెండు రోజుల సమయం ఇస్తున్నామని, ఈలోగా పరిష్కారం చూపకుంటే భారీ ఎత్తున ఉద్యమి స్తామని కవిత హెచ్చరించారు.తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థే ఉండదని ఆశించాం. కానీ దురదృష్టవశాత్తూ పర్మినెంట్ పోస్టులను కూడా ఔట్ సోర్సింగ్ గా మార్చేశారు. ఈ విధానం వల్ల కేవలం 900 ఏజెన్సీలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయి తప్ప ఐదు లక్షల మంది ఉద్యోగులకు అన్యాయం జరుగుతోంది అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పై ఒక్క రూపాయి భారం పడకుండా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నా, ఏజెన్సీలకు కొమ్ముకాస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**శాపంగా మారిన మేధావుల మౌనం**

ప్రొఫెసర్ కోదండరాం, హరగోపాల్ వంటి మేధావుల మాట నమ్మి ఉద్యోగులు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని, కానీ నేడు వారి మౌనం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని కవిత విమర్శించారు. తెలంగాణ ఉద్యమ కాలం నాటి మిలియన్ మార్చ్ తరహాలో, ఐదు లక్షల మంది ఉద్యోగులతో త్వరలోనే హైదరాబాద్ వీధుల్లో హాఫ్ మిలియన్ మార్చ్ నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.

**జాగృతి విధానం అదే..**

తమ సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరించబోతోందని వెల్లడిస్తూ, జాగృతి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అసలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ అనే పదాలే లేకుండా చేస్తామని కవిత స్పష్టం చేశారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థ మాత్రమే ఉండాలన్నదే తమ విధానమని ఆమె పునరుద్ఘాటించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు విశ్రమించబోమని, గతంలో ఖమ్మం వెలుగుమట్ల బాధితుల కోసం చేసిన పోరాటం దీనికి నిదర్శనమని గుర్తు చేశారు.



## పశ్చిమాసియాలోని అమెరికా వర్సిటీలే లక్ష్యం

- **ఇరాన్ విద్యాసంస్థలపై దాడులను ఖండించాలి**
- **మార్చి 30, మధ్యాహ్నం 12 గంటల లోపు స్పందించాలి**
- **అమెరికా, ఇజ్రాయెల్ కు ఇరాన్ హెచ్చరిక**

**టెహ్రాన్:** పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పుడు విద్యాసంస్థలపైకి దారి తీసింది. ఇరాన్ లోని రెండు యూనివర్సిటీల అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయని ఆరోపించింది. దీనికి ప్రతిదాడి చేస్తామని ఇరాన్ హెచ్చరిక జారీ చేసింది. తమ యూనివర్సిటీలపై దాడలను ధృవికరించాలని లేని పక్షంలో వారి యూనివర్సిటీలే లక్ష్యంగా దాడులు చేస్తానమని ఇరాన్ వెల్లడించింది. టెహ్రాన్ కాలమానం ప్రకారం మార్చి 30 మధ్యాహ్నం 12 గంటల నాటికి తమ విద్యాసంస్థలపై చేసిన దాడులపై స్పందించాలని కోరింది. లేని పక్షంలో ప్రతికార దాడులు చేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ఖతార్, యూఏఈ, కువైట్ వంటి దేశాల్లో అమెరికాకు చెందిన అనేక యూనివర్సిటీలు ఉన్నాయి. వాటిపై దాడులకు సిద్ధమవుతామని ఇరాన్ హెచ్చరించింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లోని అమెరికన్ క్యాంపస్‌ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. అమెరికా విదేశాంగ శాఖ తన పౌరులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## యుద్ధం కారణంగా


# ఇంధన సంక్షోభం

- **సవాళ్లను ధీటుగా ఎదుర్కొంటున్నాం**
- **మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ**



**ఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధంతో ప్రపంచ వ్యాపంగా ఇంధన సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం జరుగుతున్న ప్రాంతం అంతర్జాతీయ ఇంధన అవసరాలకు కేంద్రబిందువని చెప్పారు. దీని వల్ల సరఫరా గొలుసు దెబ్బతినడం కారణంగా పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు పెరిగే ముప్పు ఉందని మోదీ అభిప్రాయపడ్డారు. మన్ కీ బాత్ 132వ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ఇవాళ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అయితే దశాబ్ద కాలంగా భారత్ నిర్మించుకున్న అంతర్జాతీయ సంబంధాల వల్ల ఇంధన సంక్షోభాన్ని ధీటుగా ఎదుర్కొంటున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది మార్చి నెల అంతర్జాతీయంగా అత్యంత కల్లోలభరితంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. కోవిడ్ తర్వాత ప్రపంచం కోలుకుంటుందని ఆశించిన తరుణంలో ఈ యుద్ధాలు మొదలవ్వడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వల్ల కోటి మందికి పైగా భారతీయులు నివసిస్తున్న గల్ఫ్ దేశాలపై ప్రభావం పడిందని మోదీ అన్నారు. అక్కడ ఉన్న భారతీయులకు అండగా నిలుస్తున్న గల్ఫ్ దేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశంపై ఎవరూ రాజకీయం చేయవద్దని మోదీ కోరారు. 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే ముఖ్యమని, స్వార్థ రాజకీయాలకు ఇది సమయం కాదని హితవు పలికారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారం, పుకార్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కేవలం ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని కోరారు.

# గంజాయి మత్తు





- **నిర్మల్ లో ఇద్దరు మైనర్లపై అత్యాచారం**
- **స్థానికుల ఆందోళనతో పట్టణంలో ఉద్రిక్తత**
- **మహబూబాబాద్ జిల్లాలో పోలీసులపై దాడి**
- **రెండు జిల్లాల్లో హాట్ టాపిక్‌గా మారిన గంజాయి కేసులు**

**నిర్మల్/హైదరాబాద్:** గంజాయి మత్తులో ఉన్న దుండగులు నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్‌లో ఇద్దరు మైనర్లపై లైంగికదాడికి పాల్పడ్డారు. దుండగులు ముందుగా బాలికలకు గంజాయి ఇచ్చి వారిని పోచంపాడు పార్కుకు తరలించారు. అక్కడ వారిపై లైంగిక దాడికి పాల్పడగా ఒక బాలిక భయంతో పారిపోయింది. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆగ్రహించిన కాలనీవాసులు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులిద్దరినీ సఖి కేంద్రానికి తరలించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పట్టణంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులపై పోక్సో చట్టంతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని ఎస్పీ జానకి షర్మిల వెల్లడించారు. బాలికలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఇక మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండాలో పోలీస్ సిబ్బందిపై గంజాయి మత్తులో ఉన్న యువకులు దాడికి పాల్పడ్డారు. గ్రామంలో గొడవ జరుగుతున్నట్లు డయల్ 100కు ఫోన్‌రావడంతో వెళ్లిన పోలీసులు వారిని శాంతింపజేసే ప్రయత్నం చేయగా అప్పటికే గంజాయి తాగి ఉన్న కొందరు మత్తులో హల్చల్‌చేశారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

## ఇరాన్ పై అమెరికా గ్రౌండ్ ఆపరేషన్

- **ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అమెరికా**
- **ఓ వైపు శాంతి చర్చలు అంటూనే బలగాల మోహరింపు**
- **తమ భూభాగంలో అడుగు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్న ఇరాన్**

**టెహ్రాన్:** ఓ వైపు యుద్ధం ముగిస్తాం అంటూనే.. ఇరాన్ పై దాడులకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటి వరకు నీరు, ఆకాశంలో మాత్రమే దాడులు చేసిన అమెరికా దళాలు ఇప్పుడు ఇరాన్ భూభాగంపైకి వెళ్లి దాడులకు చేయాలని భావిస్తోంది. పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక శక్తిని మరింత పెంచింది. యూఎస్ఎస్ ట్రిపోలి నౌకలో 2,500 మంది సైనికులను జపాన్ కు దగ్గరలో మోహరించింది. దీంతో అక్కడ మొత్తం అమెరికా సైనికులు 3,500 పైగా ఉన్నారని యూఎస్ అధికారులు ఎక్స్ లో వెల్లడించారు. ఇరాన్ భూభాగంలో రానున్న కొన్ని వారాల పాటు భారీ ఎత్తున గ్రౌండ్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. మరోవైపు ఇరాన్ ఈ వార్తలపై ఘాటుగా స్పందించింది. తమ భూభాగంపై అడుగు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు, ఇతర మిలిటెంట్ గ్రూపులు కూడా ఈ యుద్ధంలోకి ప్రవేశించడంతో పరిస్థితి మరింత కఠినంగా మారింది. అమెరికా గ్రౌండ్ ఆపరేషన్ ప్రణాళికల వేళ అంతర్జాతీయంగా పెట్రోల్ ధరలు మరింత పెరిగాయి.



## ఈ వచ్చే నెల 6 న బాసర కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**- 100 కోట్ల తో బాసర ఆలయ పునర్నిర్మణానికి శంఖుస్థాపన**

**- 200 కోట్ల తో ఇంటిగ్రెటెడ్ స్కూల్ కు భూమి పూజ**

నిర్మల్ మార్చి 29 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

వచ్చే నెల 6 న ఉదయం 11 గంటలకు బాసరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. బాసర లో మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు ఆలయ ఆలయపున నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా ముధోల్ లో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని బాసరలోనే చేపడతారని చెప్పారు. గత ప్రభుత్వ హాయంలో నిధులు మంజూరై అప్పటి పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఆలయ పునర్నిర్మాణానికి నోచుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. పలుమార్లు ఈ విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడడం, ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, బాసరకు ముఖ్యమంత్రి రావడం శుభ పరిణామన్నారు. బాసర ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు.

# ఘనంగా మట్టల ఆదివారం

## - చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు



జగిత్యాల ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం)

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణం లోని సి ఎస్ ఐ వెస్లీ చర్చిలో ఆదివారం క్రైస్తవులు 'మట్టల ఆదివారం' వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకలను పురస్కరించుకుని మిషన్ కాంపౌండ్ లోని క్రైస్తవులు సండే స్కూల్ విద్యార్థులతో కలిసి ఈత మట్టలతో ర్యాలీ నిర్వహించారు. అటు జిల్లా వ్యాప్తంగా కూడా క్రైస్తవులు 'మట్టల ఆదివారం'ను ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల పరిసరాల్లో ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించి చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**మార్మోగిన కాంపౌండ్ వీధులు**..హోసన్నా జయం..జయం.. రాజుల రాజుకే జయం.. క్రీస్తు రాజుకే జయం అంటూ ఈతమట్టలతో ర్యాలీలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు వీధుల్లో ఈత మట్టలను చేతపట్టుకుని ర్యాలీలు నిర్వహించారు.కాగా జగిత్యాల సీ ఎస్ ఐ దేవాలయంలో ఈత మట్టలతో అందంగా అలంకరించారు. ప్రత్యేక భక్తి గీతాలు ఆలపించారు. మట్టల ఆదివారం విశిష్టత గురించి దైవ సందేశాన్ని ఆలయ గురువు జీవరత్నం అందించారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో స్థానికులు, స్థానికేతర భక్తులు తరలిరాగా, ఆలయం కిక్కిరిసిపోయింది.

# మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం) స్త్రీనిధి 13 సర్వసభ్య సమావేశం హైదరాబాద్ లో జరిగింది. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోనే బిజినెస్, రిపేమెంట్ లో ఉత్తమ పట్టణ సమాఖ్య గా మెట్ పల్లి పట్టణ స్లమ్ సమాఖ్య మెట్ పల్లి మున్సిపాలిటీ ఎంపికైంది. ఈ అవార్డు శనివారం హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ లో మంత్రి సీతక్క,మెప్మ ఎండి, సెర్ప్ యండి చేతుల మీదుగా మెప్మ ఏ ఓ శ్రీనివాస్ గౌడ్, టి యం సి సోమిడి శివ కుమార్, టి ఎల్ ఎఫ్ ప్రెసిడెంట్ బబ్బూరి లక్ష్మి స్త్రీనిధి మేనేజర్ గంగాజల అవార్డును తీసుకున్నారు.

# కోనారావుపేటలో ఉల్లాస్ పరీక్ష



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం) అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ ఎగ్జామినేషన్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ కోనరావుపేట గ్రామంలో నిర్వహించారు. అమ్మకు అక్షరమాల కార్యక్రమం మూడు నెలల క్రితం నుండి మహిళా సంఘ సభ్యులకు విద్యను అందించడం జరుగుతోంది. దానికి గాను ఆదివారం ఉల్లాస్ ఎగ్జామినేషన్ భాగంగా మహిళా సంఘ సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పరంధాములు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న అక్షరమాల విద్యాభ్యాసం ఉత్సవ్ ఎగ్జామినేషన్ నిర్వహించడం ద్వారా మహిళా సంఘ సభ్యులకు విద్య పై అవగాహన పెంపొందించాలని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మహిళా సంఘ సభ్యులకు విద్య పట్ల అవగాహన వచ్చి ప్లాస్టిక్ నివారణ మొక్కలు నాటడం ఆరోగ్యాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఏ సారయ్య మహిళ సంఘ అధ్యక్షురాలు ఉమా, లక్ష్మి, జమున, సిఏ వనిత, దివ్య మహిళా సంఘ సభ్యురాలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం) ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా మారాలని జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ జగన్ అన్నారు. జగ్గాసాగర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు ఉల్లాస్ పరీక్ష నిర్వహణ లో సర్పంచ్ సాయి గౌడ్ జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి చదువు రావాలని ఉద్దేశముతో పరీక్ష నిర్వహించడం అభినందనీయం కొనియాడారు. అందరూ కూడా ఇంటి వద్ద చదువు నేర్చుకొని స్వశక్తి సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే పథకాలు సద్వినం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో వి ఓ ఏ లు పుష్పలత, రేఖ, సంధ్య తో పాటు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం) తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మెట్ పల్లిలో తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటీ మెంబర్ తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కు నివాళులర్పించారు.కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే తెలంగాణలో ప్రతి ఒక్కరికి రాజకీయ చైతన్యం వచ్చిందని తెలిపారు. రాజకీయం సామాన్యుడి గడపకు చేరిందని, బీసీ ఎస్సీ ఎస్టీ, బడుగు బలహీన వర్గాలు సబండ వర్గాలకు చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం లభించిందన్నారు. అలనాట ఉన్న పటేల్ పట్వారి వ్యవస్థ దొరల వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పనిచేసి వారిని నిర్మూలించి ప్రతి సామాన్యుడు కూడా గౌరవంగా బతికేలాగా తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి రెండు అంశాలను సమానంగా ముందుకు వెళుతూ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచేలాగా నందమూరి తారక రామారావు,నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఆవశ్యకత ఎంతో ఉందని ఆ విధంగా అధిష్టానం పావులు కదుపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు జక్రిపోతుల చందు, మెట్ పల్లి మండల అధ్యక్షుడు కొండా రవికుమార్, కోరుట్ల మండల అధ్యక్షుడు దురిశెట్టి విద్యాసాగర్, సీనియర్ నాయకులు పోతని సత్యం, కోవూరు వెంకట్రావు, అబ్దుల్ రహీం, నోముల మల్లేశ్, అక్కినపల్లి శ్రీనివాస్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాను అగౌరవపరిస్తే సహించేది లేదు

## - పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జలకాంతం వ్యాఖ్యల పట్ల జగిత్యాల జర్నలిస్టుల నిరసన
## - గజ్జలకాంతం ప్రెస్ మీట్ ను బహిష్కరిస్తూ తీర్మానం

జగిత్యాల ప్రతినిధి మార్చి 28 (ప్రజాకలం)


తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం మీడియాపై అసభ్యకరమైన, అనుచితమైన భాషను ఉపయోగించి పాత్రికేయులను అవమానించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఆయన పాల్గొనే ప్రెస్ మీట్ లు, కార్యక్రమాల కవరేజ్‌ను బహిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జగిత్యాల జిల్లా శాఖ మరియు జగిత్యాల ప్రెస్ క్లబ్ లు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ లు తెలిపారు. ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పాత్రికేయులు గజ్జలకాంతం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉండి, రాజ్యాంగాన్ని తామే తయారు చేశామని, జై బాపు, జై సంవిదాన్ అనేదే మా లక్ష్యం అంటూ,రాజ్యాంగాలను ప్రదర్శించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడు, బాధ్యత కలిగిన వ్యక్తి ఇలాంటి పరుష పదజాలం, దూషణ మీడియాపై చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 (1) (ఏ) భావ ప్రకటన హక్కును ప్రతి పౌరుడికి కల్పించిందని, అయితే భావ ప్రకటన హక్కు కలిగి ఉన్నామంటూ, ఇతరుల భావ ప్రకటన హక్కులకు, మర్యాదకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యాన్యాలు చేయరాదంటూ ఇదే ఆర్టికల్‌లోని 5వ సబ్ క్లాజ్ తెలియజేస్తుందన్న విషయాన్ని గజ్జెల కాంతం విస్మరించడం సరికాదన్నారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ, వ్యక్తిత్వాలను హననం చేసేలా వ్యాఖ్యానాలు



చేసిన గజ్జెల కాంతం కార్యక్రమాలను,ప్రెస్ మీట్ ను జగిత్యాల జిల్లా పరిధిలో బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా యూనియన్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జగిత్యాల డిసీసీ అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు. ఇటీవల బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు, రాజకీయ నేతలు సైతం మీడియాను కించపరిచేలా మాట్లాడుతున్నారని భవిష్యత్తులో ఇది పునరావృతం అయితే జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం వారి కార్యక్రమాలను బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు కొత్తూరు మహేష్ కుమార్, ముక్క వేణుగోపాల్, గోపి కృష్ణారావు, మదన్మోహన్, జహీరుద్దీన్, హరికృష్ణ, సిరిసిల్ల వేణు, బండ స్వామి, ప్రదీప్, జహీర్, హైదర్, రాజిరెడ్డి, హనుమంతు పటేల్, రాజు రెడ్డి, మహేష్, నరేష్, శ్రీధర్ రావు, రంజిత్, హరీష్, శమ్ము, శ్రీకాంత్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నం..

# అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు



రుద్రంగి, మార్చి 29, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని నల్లగుట్ట ప్రాంతంలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను నరికివేసి భూమిని చదును చేస్తున్నారన్న సమాచారంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్, బిట్ ఆఫీసర్ బాలకృష్ణ చెట్లు నరికిన ప్రాంతానికి వెళ్లగా వారి రాకను గమనించిన వ్యక్తులు వాహనాలను అక్కడే వదిలేసి పరారయ్యారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ ఆరు ద్విచక్రవాహనలను అక్కడే వదిలేసి వెళ్లడంతో వాటిని సీజ్ చేసి పోలీస్టేషన్‌కు తరలించమన్నారు. ఆ వాహనాలు ఎవరివి చెట్లను నరికిన వ్యక్తులు ఎవరన్నది దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇష్టానుసారంగా అటవీ చెట్లను నరికి వేయడం వల్ల భావితరాలకు భవిష్యత్‌కు ఆధారమైన అటవీ ప్రాంతం కనుమరుగు అవుతుందని అంతే కాకుండా అక్రమంగా అటవీ ప్రాంతంలో చెట్లను నరికిన భూమిని చదును చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. అటవీ ప్రాంతాన్ని పరిరక్షించేందుకు ఫారెస్ట్ అధికారులకు గ్రామస్తులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విక్రమ్, హోమ్ గార్డ్ నర్సయ్య, వాచర్లు ఉన్నారు.

# బైకు డీకొని ఒకరి మృతి..ఒకరికి గాయాలు



గొల్లపల్లి మార్చి 29 ప్రజా కలం ప్రతినిది గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామ శివారులో ఉదయం 4 గంటల ప్రాంతంలో గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణశీ లస్మక్క, మోతే పోసవ్వ, మోటం కాంతమ్మలు వారి పనుల నిమిత్తం జగిత్యాలకు వెళ్తుండగా, మార్గం మధ్యలో ఎదురుగా రంగదామునీపల్లి గ్రామానికి చెందిన నర్రా పవన్ తన ద్విచక్ర వాహనం పై అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతు పురాణం లస్మక్క మోతే పోసవ్వను డీకోనగా, పురాణం లస్మక్క కు బలమైన గాయాలు కాగా మోతే పోసవ్వకూ తలకు ,చేతులకు బలమైన గాయాలు అవగా వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ పురాణం లస్మక్క మృతి చెందగా, మోతే పోసవ్వ ను మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ధర్మపురి సిఐ శ్రీ రామ్ నర్సింహారెడ్డి పరిశీలించారు. మృతురాలి కుమారుడు పురాణం సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విద్యుత్ తీగల అడ్డు

## - స్లాబ్ దశలో ఆగిన ఇంటి నిర్మాణం
## - అడ్డు తొలగించాలని వినతి



రుద్రంగి, మార్చి 29, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని మీసాల గంగవ్వ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఆమే స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టింది. చుట్టు గోడలు, పిల్లర్ల పని పూర్తయి స్లాబ్ దశకు వచ్చింది. అయితే స్లాబ్ వేయడానికి సెంట్రింగ్ పని చేయాల్సి ఉండగా ఇంటి పై నుండి విద్యుత్ తీగలు అడ్డుగా ఉండి ప్రమాదకరంగా ఉండడంతో సెంట్రింగ్ పనులు చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని, ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని భాదితురాలు మీసాల గంగవ్వ తమ ఆవేదన వ్యక్తం చేసారు. సమయానికి ఇంటి నిర్మాణం పూర్తి చేయకపోతే బిల్లులు ఆగిపోతాయని, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ ఇంటిపై నుండి వెళ్ళిన విద్యుత్ తీగలు తొలగించాలని గంగవ్వ వేడుకుంటుంది.

# తిమ్మాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## - సర్పంచ్ బాస శ్రావణ్ కుమార్

ఇబ్రహీంపట్నం మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి )



ఇబ్రహీంపట్నంమండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ బాస శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. కోరుట్లపటానికి చెందిన అలేన్ విజన్ సెంటర్ కు చెందిన డాక్టర్ ఎండి షబీర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది ప్రోగ్రాం పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్యం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మాతా శిశువు కంటి ఆసుపత్రికి 15 మందిని రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, వి డి సి చైర్మన్ రాజేశుని భూమన్న, మునిగంటి శ్రీనివాస్, రాజేశుని మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ చిత్రపటానికి ఘన నివాళులు

# అర్పించిన తెలుగుదేశం నాయకులు

## - కేక్ కట్ చేసి బీదవారికి అరటి పండ్లు, పెరుగు ప్యాకెట్లు పంపిణీ చేసిన సముద్రాల రమేష్ గుప్తా

ఎండపల్లి, మార్చి 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయంచు సదాశివ్ గుప్తా ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి నందమూరి




తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యం లో బీదవారికి, చిన్న పిల్లల కు అరటి పండ్లు పెరుగు పాకెట్లు, పంపిణీ చేశారు, ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన తరువాత కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో 9 నెలల లోనే అధికారంలోకి వచ్చి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహాను భావుడు నందమూరి తారక రామారావు అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకు వచ్చిన ఘనత కూడా ఎన్ టి ఆర్ దే ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు రాయించు సదాశివ్ గుప్తా, సముద్రాల రమేష్ గుప్తా, లడ్డు సెట్ రవి కిరణ్ గుప్తా, తెలుగుదేశం పార్టీ అభిమానులు మడప సత్యనారాయణ, తిరుపతి, పోచయ్య రాజయ్య, లచ్చయ్య, లు పాల్గొన్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల రమేష్ గుప్తా తెలిపారు.

## అమ్మకు అక్షరమాల మహిళా గ్రూప్ సభ్యులకు

# పాఠశాల లో పరీక్షల నిర్వహణ

ఎండపల్లి, మార్చి 29 : (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట ప్రాథమిక పాఠశాల లో ఆదివారం రోజున అమ్మకు అక్షరమాల మహిళా గ్రూప్ సభ్యులకు నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చడం లో భాగంగా గుల్లకోట వివోల ఆధ్వ ర్యం లో మహిళ గ్రూపు సభ్యుల కు పరీక్షలు నిర్వహించడం జరిగింది. మూడు వివో ల మహిళా గ్రూప్ సభ్యులు దాదాపు 60 మంది మహిళ గ్రూపు సభ్యులు పరీక్షలు రాసినట్లు సిఏలు తెలిపారు. ఈ పరీక్షలో పాస్ అయిన వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు సి ఎ లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమరగొండ మంజుల, చకినాల భూలక్ష్మి, బెత్తపు లత, పరీక్షలు రాసిన మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల సంక్షేమంపై
# సర్కారు నిర్లక్ష్యం వీడాలి

- ఎక్స్‌గ్రేషియా బకాయిలు వెంటనే చెల్లించాలి
- టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్
- గౌడ ప్రజాప్రతినిధులు,జర్నలిస్టులకు ఘన సన్మానం



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాజకీయంగా,ఆర్థికంగా గౌడ బిడ్డలు ఎదిగినప్పుడే సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ అన్నారు.ఆదివారం పెద్దపల్లి పట్టణ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు మరియు జిల్లా జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ వేదికపై జిల్లావ్యాప్తంగా ఎన్నికైన సుమారు 206 మంది సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,కార్పొరేటర్లు,కౌన్సిలర్లతో పాటు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 56 మంది జర్నలిస్టులను సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పల్లె రవికుమార్ మాట్లాడుతూ గౌడ కులంలో అనేక సంఘాలు ఆవిర్భవించడం విభజన కాదని,అది సామాజిక చైతన్యానికి చిహ్నమని పేర్కొన్నారు.సాయుధ పోరాటం నుండి నక్సల్బరీ ఉద్యమం వరకు,మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ గౌడ బిడ్డలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2029లో నియోజకవర్గాల పునర్విభజన,మహిళా రిజర్వేషన్లు అమల్లోకి రానున్న నేపథ్యంలో,గౌడ సామాజిక వర్గం ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా రాజకీయ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.గీత కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు.గత 30 నెలలుగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు రావలసిన ఎక్స్‌గ్రేషియా బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం సంఘాలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.మాజీ ఎంపీ ధర్మభిక్షం,మాజీ ఎమ్మెల్యే దేశం చిన్నమల్లయ్య వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని బీసీ సామాజిక వర్గాల నాయకత్వానికి గౌడన్నలు పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు.కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ సేవలందించినప్పుడే రాజకీయాల్లో సుస్థిర స్థానం లభిస్తుందని హితవు పలికారు

**గౌడల ఐక్యతతోనే సామాజికాభివృద్ధి సాధ్యం - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ కులస్తులందరూ ఐక్యంగా ఉండి రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పిలుపునిచ్చారు.గౌడ కులం కష్టాన్ని నమ్ముకుని జీవించే కులమని,ఇతరులకు సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు.అయితే,ప్రస్తుతం సంఘాలుగా విడిపోవడం వల్ల ఐక్యత లోపించి కులానికి కొంత నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మనమంతా ఒకే తాటిపైకి వచ్చి ఐక్యమత్యంగా ఉన్నప్పుడే గౌడ కులస్తులందరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.వచ్చే తరాలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని,అప్పుడే వారు చదువుతో పాటు రాజకీయంగా కూడా నాయకులుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు.రాజకీయంగా,ఆర్థికంగా శక్తివంతులైనప్పుడే మన ఉనికిని,అస్తిత్వాన్ని కాపాడుకోగలమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు,రాజమౌళి గౌడ్,నిర్వాహకులు జాగిరి అంజన్ కుమార్,బాలసాని ఈశ్వర్ గౌడ్,బాలసాని పరశురాముడు గౌడ్,వడాల నతీష్ గౌడ్,బండారి సునీల్ గౌడ్,భూషణ వేణు సురేష్ గౌడ్,బాలసాని వెంకటేశం తోపాటు పెద్ద సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చే సత్యసాయి సేవలు


## - మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సత్యసాయి సేవా సమితి ముందుకు రావడం అభినందనీయమని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కొనియాడారు.ఆదివారం పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిళ్ల మల్లయ్య మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పట్టణానికి వచ్చే ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. సత్యసాయి సేవా సమితి పట్టణంలో ఇప్పటికే అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని,ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల సహాయకులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పించడం వారి సేవా నిరతికి నిదర్శనమని పేర్కొన్నారు.పట్టణంలోని మరికొన్ని ప్రధాన చౌరస్తాలలో కూడా మజ్జిగ,అంబలి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచిస్తూ,మున్సిపల్ కౌన్సిల్ తరఫున సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంథని నర్సింగ్,ఇల్లందుల రంజని కృష్ణమూర్తి,సేవా సమితి సభ్యులు తుడుపునూరి వెంకటేశం,బొల్లం అంజన్న, హన్మంత రావు,జ్యోతి,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి

## సమష్టిగా కృషి చేసి పార్టీని బలోపేతం చేద్దాం - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ శ్రేణులు సమరోత్సాహంతో పని చేయాలని,ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గడపగడపకూ తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆయన అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం మరియు ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నాయకులతో కలిసి ఆయన విస్తృతంగా చర్చించారు.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.నాయకులందరూ సమష్టిగా కృషి చేసి భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని కోరారు.ముఖ్యంగా నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అండదండలతో సాగుతున్న మట్టి,ఇసుక మాఫియాల అక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తోందని,క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి శూన్యమని ఆయన విమర్శించారు. అభివృద్ధి పేరిట జరుగుతున్న మోసాలను,అక్రమ సంపాదనను ఎండగట్టడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు చేరువ కావాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,మాజీ కౌన్సిలర్ పెంచల శ్రీధర్,నాయకులు పూదరి చంద్రశేఖర్,ఖదీర్ ఖాన్,రేవల్లి స్వామి,పట్టణ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ల రద్దుకై పోరుబాట

## ఏప్రిల్ 1న కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి - జిల్లా కార్మిక సంఘాల జేఏసీ పిలుపు




పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. ఆదివారం గోదావరిఖనిలోని ఐఎఫ్టీయూ కార్యాలయంలో ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకుడు భూమల చందర్,ఏఐటీయూసీ కడారి సునీల్, సీఐటీయూ ఏ.ముత్యం రావు,టీయూసీఐ తోకల రమేష్,ఐఎఫ్టీయూ బి.అశోక్ లు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో,తెలంగాణలో ఈ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేయాలని వారు కోరారు.కార్మిక చట్టాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఏప్రిల్ 1న జరిగే ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు,ఎన్టీపీసీ,ఆర్ఎఫ్‌సీఎల్,సింగరేణి సంస్థల కార్మికులతో పాటు అన్ని మండల కేంద్రాల నుంచి కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు అబ్దుల్ కరీం,శనిగరపు చంద్రశేఖర్,సిపెల్లి రవీందర్,ఈసంపల్లి రాజేందర్,ఈదునూరి రామకృష్ణ, ఐ.రాజేశం,రాజేశ్వరరావు,ఎడ్ల రవికుమార్, మట్ల సమ్మయ్య,చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చూపు మెరుగు పడితేనే ప్రయాణం సురక్షితం

## రూరల్ ఎస్సై బుద్దే మల్లేష్ - రాంపల్లిలో అరైవ్ అలైవ్ ఉచిత కంటి వైద్య శిబిరం



పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అరైవ్-అలైవ్ ఫేజ్-03 కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం,రోడ్డు భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు.పెద్దపల్లి రూరల్ ఎస్సై బుద్దే మల్లేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వైద్య బృందం విచ్చేసి గ్రామస్తులకు అధునాతన కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలు పొందగా,అందులో దృష్టి లోపం ఉన్న 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లను అందజేశారు.అలాగే కంటి శుక్లాల సమస్యతో బాధపడుతున్న మరో ఐదుగురిని శస్త్రచికిత్స నిమిత్తం రిఫర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ కేవలం వాహనాలు నడపడమే కాకుండా,సరైన కంటి చూపు కలిగి ఉండటం కూడా రోడ్డు భద్రతలో కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ,సురక్షిత ప్రయాణం ద్వారా ప్రతి ఒక్కరూ తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని ఆయన కోరారు.సామాజిక బాధ్యతతో పోలీసులు నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,వైద్య బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆవిర్భావంతోనే సంక్షేమానికి నాంది

## పెద్దపల్లి టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి - ఘనంగా 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




పెద్దపల్లి,మార్చి29:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో అన్న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీది ఘనమైన చరిత్ర అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు.టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయం వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి తిరుపతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి పలువురు పార్టీ నాయకులతో కలిసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ దేశ రాజకీయ రంగంలోకి తారాజువ్వలా దూసుకువచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే తెలుగు బావుటాను ఎగురవేసిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని,పేదల జీవితాలకు పెన్నిధిగా,అన్నదాతలకు ఆశాదీపంగా,ఆడపడుచులకు అన్నగా,బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చిందన్నారు.తెలుగుజాతికి మార్గదర్శం చేసి,రాష్ట్ర ప్రగతి,ప్రజారంజక పాలన చేసిన మహానాయకుడు ఎన్టీఆర్, నీతివంతమైన రాజకీయాలతో దేశంలోనే ప్రాంతీయ పార్టీ లకు సముచిత గౌరవాన్ని,భాగస్వామ్యాన్ని కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశ మన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ ప్రణాళికను రూపొందించి,44దశాబ్దాలుగా పేదరికం నిర్మూలన, బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు ఇతర వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని వారు పేర్కొన్నారు.తెలంగాణ ప్రాంతంలో కూడా తెలుగుదేశం పార్టీ తన పూర్వ వైభవాన్ని చాటుకుంటుందని,రాబోయే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.?వివిధ పార్టీల్లో ఇబ్బందులు పడుతున్న బీసీ నేతలు,కార్యకర్తలు తిరిగి తమ సొంత గూడైన తెలుగుదేశం పార్టీలోకి రావాలని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి,అసెంబ్లీ ఇన్చార్జ్ కోల కిషన్ రావు,పట్టణ అధ్యక్షుడు కోప్పుల మురళి, అక్కపాక చంద్రయ్య,పెర్క శ్రీనివాస్ తోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలి

## -శ్రీశ్రీశ్రీ కొత్తకోట శివానంద స్వామీజీ

పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) హిందూ ధర్మ రక్షణ కోసం ప్రతి హిందువు నడుం బిగించాలని, హిందుత్వమనేది కేవలం ఒక మతం కాదని,అది మానవాళి హితం కోరే ధర్మమని శ్రీశ్రీశ్రీ కొత్తకోట శివానంద స్వామీజీ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన భారీ హిందూ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువు ఎన్నటికీ మతతత్వవాది కాదని,హిందూ ధర్మాన్ని మరియు సంస్కృతిని ప్రతి ఒక్కరూ నిత్యం ఆచరించాలని వివరించారు.ముఖ్యంగా కుటుంబాల నుండి పరివర్తన రావడానికి మహిళలు కృషి చేయాలని,దేవాలయాలను శక్తివంతమైన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని కోరారు.హిందువులు కులాల వారీగా విడిపోవడం హేయమని,సమాజంలో సమైక్యంగా జీవించినప్పుడే ధర్మ రక్షణ సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ విభాగ సహ సంఘ్ చాలక చక్రవర్తుల రమణాచారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో హిందూ సంఘటన అత్యంత అవసరమని పేర్కొన్నారు.విశ్వహిందూ పరిషత్తు జిల్లా మాతృ శక్తి సంయోజక ఠాగూర్ తారాబాయి మాట్లాడుతూ పంచపరివర్తన సిద్ధాంతాల ద్వారా కుటుంబాల్లో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,స్వదేశీ వస్తువుల వాడకం,పర్యావరణ పరిరక్షణ మరియు పౌర విధులను బాధ్యతగా పాటించాలని ఆమె కోరారు.ఈ సమ్మేళనంలో భాగంగా విద్యాభారతి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సనాతన ధర్మ ఆచరణ నాటిక సందేశాత్మకంగా సాగి అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,భజనలతో సమ్మేళనం ఆద్యంతం కోలాహలంగా,ఆధ్యాత్మిక ఆనందంతో కొనసాగింది.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు లింగారెడ్డి,కార్యదర్శి బెజ్జంకి రమేష్ చారి,సభ్యులు నోముల గోపాల్ రెడ్డి,పొట్టాల మల్లేశం,ఆవుల శ్రీనివాస్,గన్ను సత్యనారాయణ రెడ్డి,గుర్రం రాజయ్య, బూసారపు చంద్రయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.






## వృత్తి విద్యా మార్గదర్శకత్వంతోనే ఉజ్వల భవిష్యత్తు

### - పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి




పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలకు పదును పెట్టుకోవాలని,అప్పుడే పోటీ ప్రపంచంలో విజేతలుగా నిలుస్తారని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాలలో స్టార్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి విద్యా మార్గదర్శకత్వం మరియు నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.తాము ఎంచుకున్న రంగంలో కేవలం సాధారణ అవగాహనతో సరిపెట్టుకోకుండా,ఆయా విభాగాల్లో అత్యున్నత స్థాయి నిష్ణాతులుగా ఎదగాలనే పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.లక్ష్య సాధన కోసం నిరంతర కృషి,అంకితభావం అవసరమని ఆయన పేర్కొన్నారు.అనంతరం సురక్షిత ప్రయాణం -మూడవ విడత కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రతి ప్రాణం ఎంతో విలువైనదని ఆయన గుర్తుచేశారు.నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహించకుండా క్రమశిక్షణతో కూడిన ప్రయాణం చేయాలని యువతకు హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సైలు లక్ష్మణ్ రావు,నరేష్,ప్రవచనకర్త ఎస్పీ నాయక్,పాఠశాల సిబ్బంది,నిర్వాహకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




సిద్దిపేట (ప్రజాకలం) మార్చి 29. చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. విద్యాలయ ప్రాంగణాన్ని మొత్తం పరిశీలించిన ఆమె, తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మమేకమయ్యారు. విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి, రోజువారీ భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా, రుచిగా ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె పలు సూచనలు చేశారు. మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ప్రతి సబ్జెక్ట్‌పై పట్టు సాధించాలని, సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. రోజువారీ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు.
అలాగే ఉన్నతమైన విలువలతో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం శ్రమిస్తేనే విజయం సాధ్యమని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. విద్యార్థుల భోజనం, వసతి సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వెంటనే ఎస్.ఓ. దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## నైపుణ్యాల అభివృద్ధి ద్వారానే ఉన్నతమైన జీవితం, గుర్తింపు



సంగారెడ్డి, మర్చి 29(ప్రజా కలం ): కేంద్ర మానవ వనరులు మరియు యువజన వ్యవహారాల శాఖ సహకారంతో తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు 2, 3, 4 ఆధ్వర్యంలో కలవకూర్, మల్కాపూర్, అంగడిపేట గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా "నాయకత్వ లక్షణాలు – నైపుణ్యాల అభివృద్ధి" అంశంపై ఆదివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సోలాపూర్‌కు చెందిన జ్ఞాన ప్రబోధిని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్ఞాన ప్రబోధిని స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రటరీ అమూల్ గాంగిలి మాట్లాడుతూ, యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. నైపుణ్యాల ద్వారానే సరైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నాయకత్వ లక్షణాలు మరియు నైపుణ్యాల అభివృద్ధితో యువత ఏ లక్ష్యాన్నైనా సాధించగలదని పేర్కొన్నారు. యువత స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని, దేశ నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రాయోగికంగా నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా బాలికలను ఉద్దేశించి అమూల్ గాంగిలి మాట్లాడుతూ, జాతి నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, మహిళలు లక్ష్యాన్ని నిర్ణయించుకొని కృషి చేస్తే ఏ స్థాయికైనా ఎదగగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్ కుమార్, డాక్టర్ వాణి మరియు ఇతరులు పాల్గొన్నారు.



## గడి బురుజులు... వాటి ఖాళీ స్థలాలను కబ్జా జరగకుండా కాపాడుకోవాలి

### - చరిత్రను కాపాడితేనే భవిష్యత్‌కు భరోసా - సామాజిక కార్యకర్త ముజీబుర్ రహమాన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం) శతాబ్దాల చరిత్రను సాక్షిగా నిలబెట్టుకున్న కోరుట్ల పట్టణంలోని గడి బురుజులు, వాటి పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాలు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై అక్రమార్కుల కళ్ళల్లో పడుతున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ అఖిలపక్షాల ఆధ్వర్యంలో సోమవారం రోజున జరిగబోయే భారీ స్థాయి జనసమీకరణ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మేధావులు, నాయకులు, యువత పాల్గొని ఒకటై గడి బురుజులు, వాటి ఖాళీ స్థలాల పరిరక్షణకు బలమైన స్వరాన్ని వినిపించి వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని కోరుట్ల పట్టణ సామాజిక కార్యకర్త, మైనారిటీ సీనియర్ నాయకులు ముజిబుర్ రహమాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కడా చూసిన పేదల ప్రజల భూములు, ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదిగి నాయకులుగా చాలామణి అవుతూ రాజకీయ ముసుగులో ప్రజా సేవా పేరుతో కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి పేద ప్రజల భూములను, ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడం ఒక ట్రెండ్ గా మారిపోయిందనీ అన్నారు.ప్రస్తుతం అక్రమార్కుల కన్ను గడి బురుజులు, వాటి ఖాళీ స్థలాలపై పడిందని వీటిని ఆక్రమించుకోవడానికి నకిలీ దస్తావేజులతో సిద్ధమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గడి బురుజులు కేవలం రాళ్ల కట్టడాలు కాదని, అవి మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్రకు ప్రతీకలని, గతంలో ఈ గడి బురుజులు పట్టణ రక్షణలో కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం అవి కబ్జాకు సిద్ధంగా ఉండడం బాధాకరమని చారిత్రక సంపదను కాపాడటం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని గడి బురుజుల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలను కబ్జాదారుల నుండి రక్షించడమే కాకుండా,అక్రమ నిర్మాణాలు చేయడం వంటి చర్యలను సైతం వెంటనే ఆపాలని అన్నారు. ఆలస్యం జరిగితే భవిష్యత్తులో ఈ చారిత్రక కట్టడాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గడి బురుజులకు సంబంధించిన భూములను ప్రభుత్వం సక్రమంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్చాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం ద్వారా చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఒక పార్కును అభివృద్ధి చేస్తే పట్టణ ప్రజలకు విశ్రాంతి, వినోదం కోసం మంచి వేదికగా మారుతుందని పేర్కొన్నారు. అదే విధంగా దసరా, దీపావళీ, మొహర్రం వంటి పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రత్యేకంగా కొంత భూమిని కేటాయిస్తే అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగలను జరుపుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇది సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గడి బురుజుల పరిరక్షణతో పాటు వాటి చుట్టూ ఉన్న భూములను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించడం ద్వారా పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల మద్దతుతో గడి బురుజులను కాపాడి, భవిష్యత్ తరాలకు అందించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.



## నిరక్షరాస్యత రహిత సమాజమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

### -నిమ్మనపల్లి సర్పంచ్ వేల్పుల రమేష్

పెద్దపల్లి,మార్చి 29:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)
దేశంలోని ప్రతి ఒక్కరినీ విద్యావంతులను చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ తెలిపారు.ఆదివారం నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉల్లాస్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా వయోజన మహిళలకు నిర్వహించిన రాత పరీక్షలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల రమేష్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం దేశం తీవ్రమైన అక్షరాస్యత సవాలును ఎదుర్కొంటోందని,15 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు గల వారిలో సుమారు 25.76 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉన్నారని పేర్కొన్నారు.వీరిలో 9.08 కోట్ల మంది పురుషులు ఉండగా,16.68 కోట్ల మంది మహిళలు ఉన్నారని వివరించారు.సాక్షర్ భారత్ కార్యక్రమం కింద 2009-10 నుండి 2017-18 మధ్య కాలంలో 7.64 కోట్ల మందిని అక్షరాస్యులుగా మార్చడం జరిగిందని,అయితే



ప్రభుత్వ నివేదికల ప్రకారం దేశంలో ఇప్పటికీ 18.12 కోట్ల మంది వయోజనులు నిరక్షరాస్యులుగానే మిగిలిపోయారని ఆయన గుర్తు చేశారు.ఈ అక్షరాస్యత లోపాన్ని అధిగమించడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ సాక్షరత కార్యక్రమాన్ని చేపట్టిందని,ఇందులో భాగంగానే గ్రామంలోని వయోజన మహిళలకు రాత పరీక్షలు నిర్వహించినట్లు సర్పంచ్ రమేష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అట్ల కుమార్, డిస్ట్రిక్ట్ ఐబి ఏపీఎం నర్సమ్మ,సీసీ రజిత, వివోఏ అరుణ,వివో అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్, అసైన్మెంట్ భూముల స్వాధీనంపై ఆందోళన

### - మంత్రి దృష్టికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం)
సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల రైతుల భూములను ప్రభావితం చేస్తున్న రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ ప్రతిపాదిత అలైన్మెంట్‌పై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కీలక లేఖ రాశారు. గిర్మాపూర్, తోగర్పల్లి, అలియాబాద్, మారేపల్లి, రాంపూర్ తండా, మాచేపల్లి, గోటిలగుట్ట తండా, గంగారం, శివన్నగూడెం తండా గ్రామాలకు చెందిన సుమారు 525 ఎకరాల వ్యవసాయ భూములు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రభావితం అవుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఇందులో అధికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులే ఉన్నారని తెలిపారు. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఓ ఆర్ ఆర్ నుంచి 40 కి.మీ దూరంలో ఉండాల్సిన ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ ప్రస్తుతం కేవలం 23 కి.మీ దూరంలో ప్రతిపాదించబడటం వల్ల గ్రామాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ భూములే రైతుల ప్రధాన జీవనోపాధి కాగా, సంవత్సరానికి రెండు పంటలు పండే సారవంతమైన భూమిని కోల్పోతే వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా విచారణలో ఎకరానికి రూ 2 కోట్లు పరిహారం ఇస్తామని చెప్పినా అమలు కాలేదని, వాస్తవానికి ఎన్ ఎచ్-65 సమీపంలోని ఈ భూముల మార్కెట్ విలువ ఎకరానికి 6-8 కోట్లు ఉందని రైతులు పేర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల, ప్రభుత్వం మొదట నిర్ణయించిన అలైన్మెంట్‌ను కొనసాగించాలి లేదా ప్రస్తుత అలైన్మెంట్ కొనసాగితే రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధరతో పరిహారం అందించాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు.

**అసైన్మెంట్ భూముల స్వాధీనం ప్రతిపాదనపై ఆందోళన**

ఇదే సమయంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని అసైన్మెంట్ భూముల రక్షణపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరో లేఖ రాశారు. సదాశివపేట మండలం ఆరూర్, కంది మండలం చెరియాల,



కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామాల్లోని సుమారు 593. ఎకరాల అసైన్మెంట్ భూములు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ వర్గాలకు చెందినవిగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ భూముల్లో అధిక భాగం దళితులకు చెందినవిగా ఉండి, అవే వారి ప్రధాన జీవనాధారమని తెలిపారు. ప్రస్తుతం ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు అప్పగించే ప్రక్రియ గజిట్ నోటిఫికేషన్ ద్వారా వెలువడటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఈ భూములు 1997లో మరియు 2005లో భూమిలేని నిరుపేదలకు చట్టబద్ధంగా కేటాయించబడినవని గుర్తుచేశారు. ఈ భూములు కోల్పోతే బలహీన వర్గాల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని, వారి ఆర్థిక స్థితి క్షీణించే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల, అసైన్మెంట్ భూములను టిజిఐఐసి కు అప్పగించే ప్రతిపాదనను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ భూముల స్వాధీనం తప్పనిసరి అయితే, ప్రస్తుత మార్కెట్ విలువకు అనుగుణంగా న్యాయమైన పరిహారం ఇవ్వడమే కాకుండా, ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం మరియు ఒక నివాస ప్లాట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు కోరారు.

## శ్రీనిధి లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన పురుషోత్తం..



ఇబ్రహీంపట్నం మార్చ్ 29 (ప్రజా కలం ప్రతినిధి ) ఆర్థిక సంవత్సరం 2024 25 శ్రీనిధి కార్యక్రమాల్లో సెర్ప్ సిబ్బంది సీసీలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఇబ్రహీంపట్నం ఐకెపి కార్యాలయంలో పనిచేస్తున్న సిసి పురుషోత్తం. మెట్పల్లి ఐకెపి కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న తరుణంలో పురుషోత్తం క్లస్టర్లో శ్రీనిధి లో ఉత్తమ స్థానం లో ఉన్నారు. కాగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క, సెట్ సీఈవో దివ్య దేవరాజన్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండి శ్రీనాథ్ ఆధ్వర్యంలో శ్రీనిధి 13వ సరస్సు సమావేశం వేదికగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిసి పురుషోత్తమును సత్కరించారు. విధుల్లో ప్రత్యేక శ్రద్ధచూపి ప్రావీణ్యాన్ని చూపెట్టిన పురుషోత్తము అభినందించారు. దీంతో ఇబ్రహీంపట్నం మండలంలో పలువురు ఆయనను అభినందించారు

## కూకట్ పల్లి వివేకానంద నగర్‌లో జై రామన్ 3D స్టూడియో ప్రారంభోత్సవం

కూకట్ పల్లి, మార్చి 29, ప్రజా కలం ప్రతినిధి:
సీతారామయ్య గారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన 3ఐ ఫోటోగ్రఫీ సేవలు అందించాలని స్టూడియో నిర్వాహకులను కోరారు. కాలనీవాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని లాభపడాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ వేడుకలో స్థానికులు, అభిమానులు, పలు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఎల్లపుడు ప్రజాసేవలో ముందున్న డా నరేష్ కొరదల

### - ఎల్లంబండలో చలివేంద్రం ప్రారంభం

కూకట్ పల్లి, మార్చి 29, ప్రజా కలం ప్రతినిధి:
వేసవి సందర్భంగా మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎల్లంబండలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని డా నరేష్ కొరదల స్వయంగా ప్రారంభించారు. డా నరేష్ కొరదల అభిమానులు, "నరేష్ అన్న యువ సైన్యం" సభ్యులు కలిసి ప్రజల సౌకర్యార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రతలో తాగునీటి అవసరం పెరుగుతున్న సమయంలో




ఈ కార్యక్రమం స్థానికులకు ఉపశమనం కలిగిస్తోంది. ఈ సందర్భంగా డా నరేష్ కొరదల మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యము కూడా, సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. స్థానికులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, మండుటెండల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

## రాజారాంపల్లి గ్రామ పశువుల కూరగాయల వారసంత కు 2026-27 గాను బహిరంగ వేలం

### - నేడు గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ అధ్యక్షతన మధ్యాహ్నం 1:00 కు బహిరంగ వేలం

ఎండపల్లి, మార్చి 29 :(ప్రజాకలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన 2026-27 సంవత్సరానికి గాను పశువుల, కురగాయల వారసంత కు వేలం వేయుటకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ లో నేడు తేదీ మధ్యాహ్నం 1:00 గంటలకు బహిరంగ వేలం గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ అధ్యక్షతన వేలం నిర్వహించ బడును కావున వేలం లో పాల్గొనేవారు షరతులు, నిబంధనలకు లోబడి వేలం లో పాల్గొనవచ్చును. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా తేదీ (01.04.2026 నుండి 31.03.2027 వరకు) అమలులోఉండును. వేలం నకు డిపాజిట్ రూపాయలు 1.50.000 రూపాయల నగదు రూపంలో చెల్లించి లేదా డీ డి రూపేణా గ్రామ పంచాయతీ రాజరాంపల్లి పేరున ఉదయం11:00 గంటలకు డిడి కట్టి వేలం పాట లో పాల్గొన గలరని గ్రామ పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం తెలిపారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు పరీక్షలు

ఇబ్రహీంపట్నం మార్చి 29 (ప్రజా కలం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. సెల్ఫ్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించినట్లు ఏపీఎం శంకర్ తెలిపారు. కాగా ఈ పరీక్షల్లో 882 మంది మహిళలు పరీక్షలు రాసినట్లు ఆయన వివరించారు. రానున్న మరో నాలుగు నెలలు ఇంకా కొంతమంది మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు పొనకంటి వెంకట్, బాస శ్రావణ్, సీసీలు పురుషోత్తం, సాయందర్, రాజేందర్ తదితర గ్రామాల సర్పంచులు గ్రామ సిఏలు పాల్గొన్నారు

## ప్రగతి ప్రణాళిక లో బాగంగా సంగారెడ్డి లో హ్యాపీ సండే కార్యక్రమం

### - పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్




సంగారెడ్డి ప్రతినిధి మార్చి 29 (ప్రజా కలం): సంగారెడ్డి పట్టణం లోని ఆదివారం నాడు ఉదయం కలెక్టరేట్ సమీపం లోని పార్క్ లో 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హ్యాపీ సండే అనే కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా అక్కడి ప్రజలతో యోగా చేయించారు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు అందులో ప్రజల సహకారం అవసరమని అన్నారు పిలవగానే ఇంతమంది వోచి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు యోగా గురువులకు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్ల సతీష్ రెడ్డి, రవీందర్ నాయక్, ప్రీతి అశ్విన్, ఝాన్సీ రమేష్, వీణా కిరణ్, నర్సమ్మ ప్రసాద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ జ్యూవెల్లరీ వన్ గ్రామ్ గోల్డ్ షాపు ప్రారంభం




గజ్వేల్ :29 మార్చ్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )గజ్వేల్ పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్వీ జ్యూవెల్లరీ వన్ గ్రామ్ గోల్డ్ షోరూమ్‌ను ఖమ్మంపల్లి సర్పంచ్ కరుణాకరన్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన తొలి విక్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత కరుణాకరన్ రెడ్డి,మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, సామాన్య ప్రజలు అసలు బంగారాన్ని కొనలేని పరిస్థితి నెలకొందని,ఇలాంటి తరుణంలో గజ్వేల్ ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వన్ గ్రామ్ గోల్డ్ నగలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. మహిళలకు నచ్చే విధంగా,లేటెస్ట్ ట్రెండ్‌కు అనుగుణంగా అనేక రకాల డిజైన్లు ఈ షాపులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పెళ్లికూతురు అలంకరణకు అవసరమైన నగలు, మహిళలు, యువతీ యువకులు వివిధ శుభకార్యాలకు ధరించే ప్రత్యేక ఆభరణాలు ఇక్కడ లభిస్తాయన్నారు. గజ్వేల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నాణ్యతతో కూడిన వన్ గ్రామ్ గోల్డ్ నగలు ఇక్కడ సరసమైన ధరలకే లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యాజమాన్యం , నిర్వాహకులు,స్థానిక నాయకులు, మహిళలు,మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై కుల వివక్ష ఆగేది ఎప్పుడు?

### - బోడుప్పల్లో 371వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
### - కీ,,శే,,ఈతకోట గోపాలకృష్ణ 2వ వర్ధంతి
### - షామీర్పేటలో శ్రీరామనవమి ఉత్సవాల్లో దళితులకు అవమానం
### - దళితులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి
### అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



మేడిపల్లి మార్చ్ 29(ప్రజాకలం న్యూస్)

79 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా కుల వివక్ష కోరలు చాచుతుందని,అగ్రకుల నేతలు కొందరు దళితులను ఆలయ ప్రవేశం లేకుండా అవమాన పరుస్తున్నారని, ఇంకా ఎన్నాళ్లీ కులవివక్ష అని నత్తి మైసయ్య ఆక్రోశం వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 371వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం అంబేద్కర్ ఆశయసాధన సంఘం సభ్యులు కీర్తిశేషులు ఈతకోట గోపాలకృష్ణ 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈతకోట గోపాలకృష్ణ అంబేద్కర్ సిద్ధాంతాల కోసం, ఆశయ సాధన సంఘం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా శామీర్పేట్ మండలం ఆదాష్ పల్లెలో దళితులను శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనకుండా దేవుడిపై తలంబ్రాలు వేయనీయలేదని ఇలాంటి ఘటనలు నిత్యం తరచుగా జరుగుతున్నాయని,అలాంటి వ్యక్తులపైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు మందుల సూర్య కిరణ్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటుకల రవీందర్,గరుగుల యాకయ్య, సగ్గు నరసింహ, బండారి సాయి, జోగు రమేష్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్‌లో టీడీపీ జెండా ఎగరడం ఖాయం: వల్లారపు శ్రీనివాస్

### - ఘనంగా తెలుగు దేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, మార్చి 29 :ప్రజా కలం:

రానున్న ఎన్నికల్లో లష్కర్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వల్లారపు శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో పార్టీ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వల్లారపు శ్రీనివాస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి ప్రసంగించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లష్కర్ ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేదని,కార్యకర్తలం దరూ కంకణబద్ధులై పార్టీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం అని ఆయన గుర్తు చేశారు. అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన టీడీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు జి.ఎం. రమేష్, గండికోట విజయ్ కుమార్, చందర్ ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో సినీతార లావణ్య త్రిపాఠి సందడి

### - శ్రీ వెంకటరమణ గోల్డ్ అండ్ డైమండ్స్ 14వ షోరూమ్ ప్రారంభం
### - వినియోగదారులకు గోవా, దుబాయ్ టూర్





సికింద్రాబాద్, మార్చి 29 :ప్రజాకలం ప్రతినిధి: ప్రముఖ సినీ హీరోయిన్ లావణ్య త్రిపాఠి ఆదివారం సికింద్రాబాద్‌లోని ఆర్.పి. రోడ్డులో సందడి చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటరమణ గోల్డ్ అండ్ డైమండ్స్ 14వ స్టోర్ ప్రారంభోత్సవ వేడుకలకూ ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మనీష్ మాట్లాడుతూ తమ సంస్థ సంప్రదాయం,వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా అత్యుత్తమ బంగారు, వజ్రాభరణాలను వినియోగదారులకు అందిస్తోందని తెలిపారు. స్టోర్ ప్రారంభోత్సవం సందర్భంగా కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లను ప్రకటించారు. డైమండ్స్ కేవలం రూ. 46,999లకే అందుబాటులో ఉన్నాయని, అలాగే 1000 గ్రాముల వెండి వస్తువులు కొంటే 100 గ్రాముల వెండి వస్తువు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా బ్రైడల్ ఆఫర్ కింద 200 గ్రాముల బంగారం కొనుగోలుపై హనీమూన్ ట్రిప్, 500 గ్రాముల కొనుగోలుపై దుబాయ్ ట్రిప్ గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

వీటితో పాటు ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ కొన్న వారికి టీవీ, ఏసీ, ఐఫోన్ మరియు స్కూటీ వంటి ఆకర్షణీయమైన బహుమతులు అందిస్తున్నామని, ఈ ఆఫర్లు మార్చి 29 నుండి ఏప్రిల్ 5 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు.

ఆధునికతతో కూడిన సంప్రదాయ డిజైన్లు, వధూవరుల కోసం ప్రత్యేక కలెక్షన్లు ఈ స్టోర్‌లో కొలువుదీరాయని ఆయన పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం

### - శరవేగంగా శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణం పనులు
### - వాసవి మాత కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి - మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి
### - దాదాపు 10 కోట్ల రూపాయల తో ఆలయ నిర్మాణం



గజ్వేల్:29 మార్చి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో ఆర్యవైశ్య భవన్ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ పనులను పరిశీలించిన అనంతరం వైశ్య భవన్లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ,ఆర్యవైశ్య కుల దైవం జగన్మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ,గత ప్రభుత్వం కేటాయించిన వైశ్య భవన్ స్థలంలో ఆర్యవైశ్యుల దాతల సహకారంతో,దాదాపు పది కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని త్వరలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని కోరారు,ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,2వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్,ఏ ఎం సి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, సూర.ఆంజనేయులు, అత్తెల్లి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్,మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్,ఎర్రం శ్రీనివాస్,తోట బిక్షపతి,ములుగు రంగయ్య,గుడాల రాధాకృష్ణ,ఉప్పల కృష్ణమూర్తి,అత్తెల్లి నాగేంద్రం,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళా మణులు, చిన్నారులు యువకులు తదితరులు పాల్గొన్నారు

### దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ సభ్యులుగా

## కంకల ఏలేందర్ కురుమ



మేడిపల్లి,మార్చి 29(ప్రజాకలం న్యూస్)

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కమిటీని ప్రకటించింది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా మోటకొండూర్ మండలానికి చెందిన కంకల ఏలేందర్ కురుమను సభ్యునిగా నియమించింది. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆయన త్యాగస్ఫూర్తిని యువతకు పరిచయం చేయడం,పోరాట చరిత్రను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పడం లక్ష్యంగా ఈ కమిటీ పనిచేయనుందని అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జయంతి,వర్ధంతి కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. కంకల ఏలేందర్ కురుమను కమిటీ సభ్యునిగా ఎంపిక చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు,కురుమ సంఘం నాయకులు, సామాజిక వర్గాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు దగ్గరగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలకు కంకల ఏలేందర్ కురుమ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కమిటీ లక్ష్యాల సాధనలో కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.


## ఉల్లాస్ మహిళ వయోజన విద్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ప్రాజెక్టు అధికారి -సంధ్యారాణి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 29:వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఉల్లాస్ వయోజన విద్య పరీక్ష కేంద్రాన్ని సందర్శించి విద్యను అభ్యసించి పరీక్ష రాస్తున్న వయోజన మహిళలతో మాట్లాడుతూ చదువుకు వయసుతో సంబంధం లేకుండా ఎప్పుడైనా చదువుకోవచ్చు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతంలో ఉంటున్న మహిళలు నిరక్షరాస్యత నుండి అక్షరాస్యులుగా మార్చాలని ఉద్దేశం అనంతరం పరీక్ష సెంటర్ లో ఏర్పాటు చేసిన వసతులను చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం మాణిక్యం, సీసీలు సాయన్న, వెన్నెమురళి మరియు పి ఓ ఏ లు సుమలత, లత,రూప, స్వరూప మహిళలు పాల్గొన్నారు.

## ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు

### నేడు అమ్మకు అక్షరమాల పరీక్ష విజయవంతం ...
### జ్ఞానంలో పెట్టుబడి పెడితే,అది అత్యుత్తమ వడ్డీనిస్తుంది.
### సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు మనోభావం..
### కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు



తల్లాడ మార్చి 29, ప్రజా కలం న్యూస్ ఇల్లాలు చదువు ఇంటికి వెలుగని ప్రతి మహిళ చదువుకుంటేనే ఆ కుటుంబం పేదరికం నుంచి బయటకు వస్తుందని కాబట్టి ప్రతి మహిళ చదువు నేర్చుకుని తన కుటుంబాన్ని తీర్చిదిద్దుకునే విధంగా ప్రయత్నం చేయాలని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు,స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంబటి శ్రీధర్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మకు అక్షరమాల వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా విద్య నేర్చుకున్న మహిళలకు పినపాక జిల్లా పరిషత్తు పాఠశాలలో ఏపిఎం రవికుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో గత తొమ్మిది నెలలుగా అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో 8 మంది వాలంటీర్లు ముగ్గురు వివోఏలు కలసి మొత్తం 120 మందికి చదువును నేర్పించారు. మండల వ్యాప్తంగా మొత్తం 2760 అరవై మందిని మహిళలను నిరక్షరాస్తులుగా గుర్తించగా మొదటి విడతగా 1540 మందిని పరీక్షకు అర్హత సాధించిన వారికి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో రాయడం, చదవడం,గుర్తించడం గణితం మరియు సామాజిక అంశాలను పరీక్ష పేపర్లో నిక్షిప్తం చేశారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా పరీక్షలు రాసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు హాజరై పరీక్షలను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతి మహిళా చదువుకోవాలని తద్వారా గ్రామాలు మండలాలు జిల్లాలు రాష్ట్రం అభివృద్ధి సాధిస్తేనే ప్రగతి బాటలు వేసినట్లు అవుతుందని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సర్ప్ సంస్థ దత్తత తీసుకొని దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు విద్యను అందించి పరీక్షను విజయవంతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతం అయినదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ. అడిషనల్ కలెక్టర్ ఖమ్మం ఆదేశాలు మరియు దివ్య ఆదేశాల ప్రకారం మండలంలో 1540 మందికి పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసామని ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వారికి అనుకూలమైన సమయంలో పరీక్ష రాసే వెసులుబాటు కల్పించిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిసిలు భారతి, మాధవి,సాయమ్మ, భద్రమ్మ,నిర్మల మరియు సీత సూపర్వైజర్లుగా వ్యవహరించి పర్యవేక్షణ బాధ్యతలను విజయవంతం చేశారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న అందరు వివోఏలు మరియు వాలంటీర్లు ఇన్విజిలేటర్లుగా బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పరీక్షను విజయవంతం చేయడంలో విజయం సాధించారు. ఎక్కడ చిన్న పొరపాట్లు కూడా జరగకుండా అందరికీ పరీక్ష పేపర్లు రిజిస్ట్రేషన్ కాపీలు పెన్నులు సంబంధిత సామాగ్రిని ముందుగానే చేరవేర్చి ప్రణాళిక బద్ధంగా విజయవంతం చేశారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే ప్రతి కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఏపీయం రవికుమార్ తెలియజేశారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షల్లో పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, మంగాపురం సర్పంచ్ దుగ్గిదేవర నాగ నరసింహారావు, నూతనకల్ సర్పంచ్ తేలపుట శ్రీదేవి,జిల్లా పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ గిరిజా రాణి మరియు మండల ప్రముఖులు ఆయా గ్రామాలలో ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు స్థానిక ఏపిఎం రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వివిధ గ్రామాల సర్పంచ్ లకు, మరియు ఆ గ్రామ ప్రముఖులకు, ప్రభుత్వ అధికారులకు, పరీక్షల్లో హాజరైన మహిళలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.